RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 113 పేజీలు - 08 శనివారం 21 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

● రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు ● మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు ● ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు ● 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా ● జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు ● విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు ● వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు ● విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు ● పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు ● విద్యా శాఖకు రూ.26,674 కోట్లు ● వైద్య శాఖకు రూ.13,679 కోట్లు ● కార్మిక శాఖకు రూ.998 కోట్లు ● మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు ● ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు ● బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు ● మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు ● యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు ● మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు ● మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు ● ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు ● అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క








**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 20:** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు.రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను మిగతా2లో...


## గోదావరిలో ఐదుగురు గల్లంతు

● ఇద్దరి మృతదేహాలు లభ్యం ● మిగిలిన ముగ్గురి కోసం గాలింపు



**తొలి అక్షరం/భద్రాచలం,మార్చి 20 :** గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదుగురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మిగతా2లో...

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




**తొలి అక్షరం/అమరావతి,మార్చి 20 :** ముస్లింలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వారు ట్వీట్ పెట్టారు.ఇస్లాం మతం లో అత్యంత పవిత్రమైన మిగతా2లో...

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి


2లో

అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి వాహనాలను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఘటనలో ఏడుగురు దుర్మరణం



**తొలి అక్షరం/చెన్నై,మార్చి20:** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న ఇతర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది మిగతా2లో...

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

● అప్పలకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

● బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో మిగతా2లో...

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

- డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత మిగతా2లో...

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** పవిత్ర రంజాన్( ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా మిగతా2లో...

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం



● ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు ● మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్ ● పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది

● భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి పరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పింఛన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మిగతా2లో...

## ప్రేమాభిమానాల పరిమళం రంజాన్...

ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్


2లో

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తిరగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించడమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన – ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్–2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేలకోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

# బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు సార్లు రైతుబంధు ఎగొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రేమాభిమానాల పరిమళం రంజాన్...


## - ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 20 :** రంజాన్ మాసం ఆఖరి పర్వదినమైన 'ఈద్ ఉల్ ఫితర్' సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజా ప్రత్యేక దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని, ఈ సందర్భంగా పరస్పర శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు.లౌకికవాద విలువలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్న మతాల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ, గంగా జమునా తహజీబ్‌కు ప్రతీకగా బీఆర్ఎస్ పాలన కొనసాగిందని తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, ప్రగతి కోసం విద్య తదితర రంగాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వారి జీవన విధానంలో గుణాత్మక మార్పునకు దోహదం చేశాయని వివరించారు. ప్రగతి తిరిగి పుంజుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

# ప్రీమియం పెట్రోల్‌పై రూ.2 పెంపు

- బల్క్ డీజిల్‌పై రూ.22 అదనపు భారం
- యుద్ధం నేపథ్యంలో పెట్రో వాత మొదలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 20 :** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దేశంలో పెట్రో వాత మొదలైంది. దేశంలో శుక్రవారం ప్రీమియం లేదా హయ్యర్ గ్రేడ్ పెట్రోల్ ధర లీటరుకు రూ.2 చొప్పున పెరిగింది. అదే విధంగా పారిశ్రామిక వినియోగం కోసం కొనుగోలు చేసే బల్క్ డీజిల్ రేటు లీటరుకు దాదాపు రూ. 22 పెరిగింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరగడంతో ఈ పెంపు ఏర్పడింది.అయితే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ప్రీమియం 95–ఆక్టేన్ పెట్రోల్ ధర ఢిల్లీలో లీటరు రూ. 99.89 నుంచి రూ. 101.89కి పెరిగింది. అదే విధంగా బల్క్ లేదా ఇండస్ట్రియల్ డీజిల్ ధర ఢిల్లీలో లీటరు రూ.87.67 నుంచి రూ. 109.59కి చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రస్థాయికి చేరుకోవడంతో గురువారం అంతర్జాతీయ ముడి చమురు ధర బ్యారెల్ 119 డాలర్లు ఉంది.

# గోదావరిలో ఐదుగురు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశమని సీఎం తెలిపారు. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలు అన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంటూ ఈద్ ముబారక్ అని సీఎం ట్వీట్ పెట్టారు.

# ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**తొలి అక్షరం/అమరావతి,మార్చి 20:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సేలం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కోయంబత్తూరు నుంచి సేలం బయలుదేరింది. బస్సు ఉత్తమ శోలపురం దగ్గర హైవేపై వెళుతుండగా అదుపుతప్పింది. డివైడర్‌ను దాటుకుని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఆ రోడ్డుపై వెళుతున్న ఓ బైక్‌తో పాటు టెంపోను ఢీకొట్టింది. బైక్, టెంపో నుజ్జునుజ్జయ్యాయి. బైకుపై ప్రయాణిస్తున్న ఓ మహిళతో పాటు ఆమె కూతురు అక్కడికక్కడే మరణించారు. ఇక.. టెంపోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 11 నెలల చంటిపాప కూడా ఉండటం విషాదకరం.మాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలుపెట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతివేగం కారణంగానే బస్సు అదుపుతప్పి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రమాదానికి సంబంధించి పూర్తి దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు.'రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 20:** కట్టంగూర్ మండలం ఎరసానిగూడెం గ్రామానికి చెందిన కడారి జానయ్య యాదవ్ కుమారుడైన కడారి శివాజీ యాదవ్(18సంవత్సరాలు) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల నివాళులు అర్పించి దహన సంస్కారాల నిమిత్తం 5000(ఐదు వేయిల రూపాయలు) ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఎరసాని కూడా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపాల రాఘవరెడ్డి, కొమ్మనవైన శంకర్ యాదవ్, చెరుకు యాదయ్య, నాలుగవ వార్డు మెంబర్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, రెండవ వార్డ్ మెంబర్ గంగాదేవి నాగమ్మ లింగస్వామి, ఏడవ వార్డు మెంబర్ ముప్పిడి శిరీష శంకర్, బండారు నరేష్, ముప్పిడి నరసింహ, కర్రు నరసింహ, యాపాల వెంకటరెడ్డి, కడారి వెంకన్న.. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ వీ ఫౌండేషన్ సేవలు వెళ్లకట్టలేనివి





**తొలి అక్షరం/ మేడిపల్లి/ మార్చి20:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆర్ వీ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మేడిపల్లి పరిధిలో ఆర్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వజ్రెష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవలో ముందుండే తుంగతుర్తి రవి వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనేక ప్రాంతాల్లో ఇటువంటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారని, అపాధలో ఉన్నవారికి చేదోడుగా నిలుస్తారని ఆయనకు అన్ని రకాలుగా అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పప్పుల అంజిరెడ్డి, సుభాష్ నాయక్, అనంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంనికీ హాజరైన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పేదోడి సొంతింటి కల ప్రజ ప్రభుత్వం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వం లో నెరవేర్చే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండలం టీ కే తండా గ్రామపంచాయతీ పరిధిలో గల బొగ్గుల తండా వాస్తవ్యులు బోడ రవి -మౌనిక ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలియ చేసిన టీపీసీసీ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నాయకుడు తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**● సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం**





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 20:** కార్మిక ఉద్యమ నాయకుడు తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలు నిర్మించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి తిరందాసు గోపి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా రామన్నపేట సిఐటియు మండల కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం " లేబర్ కోడ్లు -కార్మికులపై ప్రభావం " అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్మికుల హక్కులని కాలరాస్తూ కార్పొరేట్లకు తివాచీలు పరిచే విధంగా నాలుగు లేబర్ చట్టాలను తీసుకువచ్చి కార్మికుల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు పనికి తగ్గ వేతనం లేకుండా పెరిగిన ధరలతో ఇల్లు గడవక ఇబ్బందులు పడుతుంటే ములిగే నక్క పై తాటికాయ అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం నూతన మూలంగా పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడుతున్నాయని పని భారం పెరిగి కార్మికులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మిక ఉద్యమంలో తిరందాసు గోపి పాత్ర వెలకట్టలేనిదని అనేక కార్మిక పోరాటాలకు సారధ్యం వహించి రామన్నపేటలో రోడ్డు ప్రమాదంలో మరణించడం కార్మికుల ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.తిరందాసు గోపి పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి రాము,జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగాల మారయ్య,గాదెకృష్ణ, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు పల్లె సత్యం, వేముల సైదులు,బజార్ హమాలి సంఘం నాయకులు మోటె అంజయ్య,రేగు జంగయ్య,మిర్యాల బిక్షం, నరసింహ, మిర్యాల శ్రీశైలం, మొగులయ్య,నాగటి అంజయ్య, స్వామి,గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు మళ్లీ మొండిచేయి

**హామీలు మాటల్లోనే... దివ్యాంగులపై కొనసాగుతున్న నిర్లక్ష్యం**

**ఇంకెంతకాలం అన్యాయం?... మాపై వివక్షత**

**పెన్షన్ పెంపు ఎక్కడ?...ప్రభుత్వంపై దివ్యాంగుల ఆగ్రహం**

**తీరు మార్చుకోకపోతే గట్టి గుణపాఠం...దివ్యాంగుల హెచ్చరిక**

**బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం...ఎన్‌పీఆర్‌డీ ఆగ్రహం**

**ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్**

**దివ్యాంగుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు**

**ఎన్‌పిఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి.**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగుల సమస్యలను పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు.అసెంబ్లీ సమావేశాలలో కూడా దివ్యాంగుల పెన్షన్ పెంపు అంశాన్ని ప్రస్తావించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఇంకెంతకాలం తప్పుడు హామీలతో దివ్యాంగులను మోసం చేస్తారని ప్రశ్నించిన ఆయన, ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకొని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో దివ్యాంగుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన 2016 చట్టం ప్రకారం తమకు లభించాల్సిన హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై వివక్షత చూపడం సమాజానికి మంచిది కాదని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోకపోతే తగిన గుణపాఠం నేర్పేందుకు వెనుకాడబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజా ప్రభుత్వ బడ్జెట్ సామాజిక న్యాయం దిశగా ముందడుగు

**● మాజీ జడ్పిటిసి కేశంపేట తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** ప్రజల ప్రయోజనాలే పరమావధిగా,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వంలో 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధనలో కీలక అడుగుగా నిలిచిందని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రికార్డు స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాదారులుగా వ్యవహరిస్తూ, వారి అభ్యున్నతినే లక్ష్యంగా పెట్టుకుని ఈ బడ్జెట్‌ను చిత్తశుద్ధితో రూపొందించినట్లు ఆయన అభిప్రాయపడ్డారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గినప్పటికీ, తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి 10.7 శాతానికి పెరగడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17,82,198 కోట్లకు చేరిందని వెల్లడించారు.దేశ సగటు వృద్ధి రేటుతో పోలిస్తే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేసిందని, దేశ జీడీపీలో 5 శాతం వాటాతో రాష్ట్రం బలమైన గ్రోత్ ఇంజిన్‌గా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి ఈ గణాంకాలే స్పష్టమైన సాక్ష్యాలని పేర్కొన్నారు.

# గట్టు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి వేమవరం సుధీర్ బాబు మాజీ ఎంపీటీసీ



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 20:** రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామపంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మృతదేవానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ 9 వ వార్డు మెంబర్ నక్క రాములు 10 వార్డ్ మెంబర్ నల్ల సైదులు నాయకులు చొప్పరి లింగయ్య బీరం రాంరెడ్డి వంగాల నవీన్ ఎరబోయిన సత్తయ్య రేముడాల వెంకన్న గట్టు శేఖర్ వంగాల సాయి మేడబోయిన శ్రవణ్ బాతుకు అంజయ్య అక్కెనపల్లి యాదయ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం:పల్లగొర్ల మోదీరాందేవ్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 20:** బడ్జెట్లో ఫీజురియంబర్స్మెంట్ కు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు విద్యారంగానికి కేటాయించిన 26674 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 24వేల కోట్లు పోతాయిఅణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి పల్లగొర్ల మోదీరాందేవ్ బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు నార్కట్పల్లి బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.24లక్షల కోట్ల బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8% అంటే 26674నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 8 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు 4000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలను గోవింద కొట్టారు ప్రభుత్వానికి మూసి ప్రాజెక్టు ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి అలాగే స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా కమీషన్లు వచ్చే పథకాలకే బడ్జెట్ కేటాయింపులు చేశారు ఇతర రాష్ట్రాల విద్యకు ప్రాధాన్యమిస్తూ వాళ్ల రాష్ట్ర బడ్జెట్లో బీహార్ 19 శాతం నిధులు మధ్యప్రదేశ్ 17%, రాజస్థాన్ 16%, కేరళ 14% పక్కనున్న తమిళనాడు 13.5% నిధులు ఆయా రాష్ట్రాలు విద్యకు పెద్దపీట వేసి పరిపాలన చేస్తుంటే తెలంగాణలో మాత్రం విద్యార్థులను బిచ్చ బతుకులు చేసింది ప్రభుత్వం , చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు విద్యా కమిషన్ను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు ఈ ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు, లతీఫ్, కప్పల నరసింహ, పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్, బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 23న భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**● కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఈనెల 23 తేదీన షహీద్ భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ, భగత్ సింగ్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.ఈ సభకు ప్రధాన వక్తలుగా వాగ్గేయ కారుడు, శాసనమండలి సభ్యులు శ్రీ గోరేటి వెంకన్న, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ ఆమంచి నాగేశ్వర్, వక్తలుగా తాళ్ల నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు వివిధ ప్రజా సంఘాలు నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా 23న జరిగే భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభకు విద్యార్థులు యువజన సంఘాలు ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మిక కర్షకులు ప్రజలు ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలనికోరడం జరిగింది. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్ రాజు శ్రీను నాయక్ ఈశ్వర్, కుర్మయ్య పి.వెంకటరమణ శ్రీకాంత్ యుటిఎఫ్ నాయకులు. ఎన్.నర్సిములు, బిజిలి సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ జేఏసీ నాయకులు జనార్ధన్ , బాలు నాయక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డా.దాసరి రవి శంకర్




**తొలి అక్షరం/వేంపల్లె మార్చి 20:-** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవి శంకర్ ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర నెల ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి,ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డా.దాసరి రవి శంకర్ మాట్లాడుతూ రంజాన్ కేవలం ఉపవాసాలకే పరిమితం కాకుండా,క్రమశిక్షణ,దయ,పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ నెలలో చేసే ప్రార్థనలు, సత్కార్యాలు అన్నీ ఫలించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపవాసం ద్వారా ఆకలి,కోపం వంటి భావాలను జయించే శక్తి పెంపొందుతుందని,ఇది మనసుకు శాంతి మరియు ఆత్మసంతృప్తిని అందిస్తుందని తెలిపారు. దానం (జకాత్) ద్వారా అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం రంజాన్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇది సమాజంలో సానుభూతి, సహకార భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. చివరిగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు మరియు శ్రేయోభిలాషులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### - ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన తాటికొండ బుగ్గ రాముడు

**తొలి అక్షరం/నంద్యాల మార్చి 20:-** సర్వమానవ సమత్వానికి, కరుణకు మరియు దాతృత్వానికి రంజాన్ పండుగ నిలువుటద్దమని నంద్యాల జిల్లా 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆయన జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లింలు చేపట్టిన కఠిన ఉపవాస దీక్షలకు ఈ వేడుక ముగింపు అని కొనియాడారు. రంజాన్ పండుగ సమాజంలో సుహృద్భావాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో 38వ వార్డు ప్రజలందరికీ, జిల్లా వాసులకు సకల శుభాలు కలగాలని, ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు.

## పవిత్ర రంజాన్



**తొలి అక్షరం/ఆళ్లగడ్డ మార్చి 20:-** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే విధంగా చిత్రాన్ని గీచాడు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి విజయ్. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు ఆ అల్లాను చేరాలని ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ దేశాల యుద్ధం ముగిసి ప్రపంచ దేశాలలో శాంతి నెలకొనేలా పండుగ ఉండాలన్న ఆశాభావంతో చిత్రాన్ని చిత్రీకరించాడు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగాది పర్వదినాన ఆత్మీయ విందు ఇచ్చిన ఉల్లి సుబ్బరాయుడు

**తొలి అక్షరం/సిరివెళ్ల మార్చి 20:-** మండల మాజీ కన్వీనర్ ప్రముఖులు ఉల్లి సుబ్బ రాయుడు ఉగాది పర్వది నాన బంధుమిత్రులకు ఆత్మీయులకు శ్రేయోభి లాషులకు ఆత్మీయ విందుని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పొలిమేర దేవతలైన మారెమ్మ తల్లికి ,పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉల్లి సుబ్బరాయుడు కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తన గృహంలో ఏర్పాటు చేసిన విందుకు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు జర్నలిస్టులు, పెద్ద సంఖ్యలో హాజరై విందు లో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. మండల వ్యాప్తంగా అందరికీ సుపరిచితంగా స్నేహపూర్వ కంగా సోదర భావంగా మెలిగే ఉల్లి సుబ్బరాయుడుఆత్మీయ విందుకు పార్టీలకతీతంగా ప్రముఖులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గమనార్హం.

# హిందువుల ఐక్యత ఒక్కటే హిందూ ధర్మ పరిరక్షణకు మార్గం

### హిందు వాహిని ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని నాయకులు

### షాద్ నగర్ పట్టణంలో గత 18 సంవత్సరాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హిందూ వాహిని

### అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొనండి.... కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** హిందువుల ఐక్యత ఒక్కటే హిందూ ధర్మ పరిరక్షణకు మార్గం అంటూ షాద్ నగర్ పట్టణంలో ఈనెల 27వ తారీఖున శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా శ్రీరామ శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్, అందే బాబయ్య, మరియు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, చెట్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, మచ్చలము మురళి, క్యామ మహేష్, గుండు అశోక్, అశోక్ పేట, అమ్మ పురం శేఖర్ గౌడ్ సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, మ్యాడమోని మధు, మంగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బండారు రమేష్ మాట్లాడుతూ ఈ శ్రీరామ శోభాయాత్ర లాంటి ధార్మిక కార్యక్రమాలు ర్యాలీల ద్వారానే హిందువుల మానసిక ధైర్యం పెరుగుతుందని, అందువల్ల ఇటువంటి కార్యక్రమాలు హిందూ సమాజానికి అత్యంత ఆవశ్యకమని అలాగే హిందూ యువకులు మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకొని ఓ బలమైన సమూహంగా దృఢనిశ్చయమైన ధర్మ రక్షణ సంకల్పంతో ముందుకు సాగాలని హిందువుల ఐక్యత ఒక్కటే హిందూ ధర్మ పరిరక్షణకు మార్గమని యువత కచ్చితంగా ధర్మ రక్షణ దేశ రక్షణ వైపు నిలబడాలని అన్నారు. నేల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూషాద్ నగర్ పట్టణంలో గత 18 సంవత్సరాలుగా హిందు వాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ శోభాయాత్ర షాద్ నగర్ యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపుతుందని , హిందూ బంధువులు శ్రీరామ శోభయాత్ర వేడుకను వీక్షించడానికి కుటుంబ సమేతంగా తరలిరావాలని, రాజకీయాలకు అతీతంగా ఇటువంటి ధార్మిక కార్యక్రమాల్లో యువత పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు, అలాగే ప్రతి హిందువు తన వంతు బాధ్యతగా తన చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న హిందూ వ్యతిరేక కార్యకలాపాలను ఎల్లవేళలా దృష్టి సారిస్తూ హిందూ ధర్మ రక్షణకై జాగృతం అయి హిందువులంతా ఏకతాటిపైకి వచ్చే విధంగా హిందూ యువత పనిచేయాలని అన్నారు. అందే బాబాయ్య మాట్లాడుతూ ఈమధ్య షాద్ నగర్ లో జరిగిన రెండు మూడు సంఘటనలు షాద్ నగర్ సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదని అందువల్ల హిందువులందరూ ఐక్యమత్యంతో ఉండి మనల్ని మనం రక్షించుకోవాలని యువత శ్రీరామనవమి యాత్రలో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అలాగే యాత్ర చివరి వరకు యువత అండగా నిలబడాలని షాద్ నగర్ పట్టణంలో జరిగే ఈ ఘనమైన వేడుకను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసులోటి శ్రవణ్, గుడాల రమేష్, తమ్మికొండ రాజ శేఖర్, శీలం శ్రీకాంత్, పిట్టల మల్లేష్, రోళ్ళ గిరి, వినయ్, నరేష్, మల్లేష్, అక్షయ్, కొత్త సతీష్,శ్రీను, దేవేందర్, మహేష్, భాను, అనిల్, మధు,పట్టణంలోని అన్ని కాలనీలకు చెందిన హిందు వాహిని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చ నాయక్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి

- మున్సిపల్ చైర్మన్ బానోత్, వైస్ చైర్మన్ అల్లంతో చిలువేరు సమ్మయ్య గౌడ్ సహా నాయకుల సంతాపం
- మచ్చర్ల గ్రామంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 20:** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల మృతిచెందడంతో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీతా వెంకన్న నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు, భూమాటి పురుషోత్తం మచ్చర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నప్పటికీ, నాయకుల పరామర్శతో కుటుంబ సభ్యులకు కొంతమేర ధైర్యం చేకూరినట్లు గ్రామస్థులు తెలిపారు.

## శ్రీరామ శోభాయాత్రకి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఆహ్వానం అందజేసిన హిందూ వాహిని సభ్యులు

### హిందు వాహిని ఆధ్వర్యంలో శ్రీరామనవమి నాడు నిర్వహించే శ్రీరామ శోభాయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** ఈనెల 27 శ్రీరామనవమి నాడు షాద్ నగర్ లో నిర్వహించబోయే శ్రీరామ శోభాయాత్ర కార్యక్రమానికి గౌరవ షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, అలాగే వార్డు కౌన్సిలర్లు సంతోషి భాయి చందులాల్, రాజు నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిసి శోభాయాత్రకు ఆహ్వానం అందజేసిన హిందూ వాహిని సభ్యులు చెట్ల వెంకటేష్ ,క్యామ మహేష్, సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, కమలాజి శ్రీనివాస్ చారి, గుండు అశోక్, గంద్రాతీ శివశంకర్, మంగా విజయ్, పసులోటి శ్రావణ్, గుడాల రమేష్, అల్లాడి శ్రీను, మ్యాడమోని మధు, రామకృష్ణ, దేవేందర్, అశోక్, తరుణ్, శ్రీకాంత్, మరియు హిందు వాహినీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కేసముద్రం మున్సిపాలిటీ బండి భద్రమ్మకు ఘన నివాళి

- డాక్టర్ ఉప్పుల ఏకాంతం కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఓదార్పు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 20:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ ఆర్.ఎం.పి డాక్టర్ ఉప్పుల ఏకాంతం మేనత్త బండి భద్రమ్మ ఇటీవలే కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీతా వెంకన్న నాయక్, ఆర్ టి ఏ మెంబెర్ రావుల మురళీ, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు శుక్రవారం మృతురాలి నివాసానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం పుత్రశోకంలో ఉన్న డాక్టర్ ఏకాంతం మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు భూమాటి పురుషోత్తం రావు, అల్లం గణేష్ యాదవ్, బానోత్ బాధ్య, బానోత్ కిషన్, పాల ముకేష్, హరి కృష్ణ, గార్ల సాయి, గుగులోత్ రాజా శేఖర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు..

## బంజరుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంజిత్ రెడ్డి మరియు హరీష్ రెడ్డి, హరి ప్రసాద శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు..నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈజీస్ నిధుల నుండి 500000లక్షల రూపాయల సి సి రోడ్డు పొన్నాల రవి, ఇంటి నుండి కుమారస్వామి ఇంటి వరకు సి సి రోడ్డు శాంక్షన్ కాగా శంకుస్థాపన చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బంజర్ పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ ఉపసర్పంచ్ ఎర్ర సుజాత -రాజు వార్డ్ సభ్యులు మంద ఉపస్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు ఎండి సర్వర్ తడుగుల సాంబరాజు కడుతూరి రవి పొన్నాల నర్సిరెడ్డి కుమారస్వామి పొన్నాల రవి బంజేరుపల్లి కాంగ్రెస్ పార్టీయూత్ ప్రెసిడెంట్ పొన్నాల స్వామి అలుబుజు చిట్టిబాబు మంద రాజు పొన్నాల విజేందర్ పొన్నాల కృష్ణ బోడ భాస్కర్ మాదాసు విక్రమ్ ఒరే బాబు భూక్యా భద్రు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ బాజుమిట్టు నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వాగ్యనాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో భక్య తండ,దేవనాయక్ తండ గోలియా నాయక్ తండలో వీధి దీపాలను ప్రారంభించిన సర్పంచ్ బాజుమిట్టు మరియు ఉప సర్పంచ్ బోడ భీమన్నఈ కార్యక్రమంలో బంజరుపల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్, బంజరపల్లి సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు, వాగ్యనాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ రవి,చిట్టిబాబు వార్డ్ సభ్యులు రీనా చిట్టి మమత రాకేష్ మరియు విజన్,సామ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జై భీమ్ పాదుపు సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం కొత్తూరు గ్రామం లో జై భీమ్ పొదుపు సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత . భారత రత్న . విశ్వ విజ్ఞాని. చిన్న రాష్టాల ప్రదాత. డాక్టర్. బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు. మాంకాల. యాదగిరి. జిల్లా నాయకులు డాక్టర్. ఈదునూరి. వెంకటేశ్వర్లు. జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షులు.న్యాయవాది. కందికట్ల. వీరేష్. . జై భీమ్ పొదుపు సంఘం సభ్యులు. ప్రజా సంఘాల నాయకులు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర

**311 మందికే ఇళ్లా? మిగిలిన పేదల మాటేమిటి?.**

**భూదాన్ భూముల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి.**

**ఆరు గ్యారంటీలు 'సున్నా'.. కమీషన్లు 'మిన్న'.**

**ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం.**

**బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు.**

**ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆందోళన**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం.**

**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 20:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల పాలిట శాపంగా మారిందని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర దాగి ఉందని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి ఒడిగట్టిందని బీజేపీ ఆరోపించింది. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన భారీ ఆందోళన కార్యక్రమం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలకు వేదికగా నిలిచింది. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ, ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేదల ఆక్రందనల నడుమ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శ్రేణులు కదంతొక్కాయి. పార్టీ జెండాలు చేత పట్టి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున కలెక్టర్ కు వెళ్లి నినాదాలు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. **పేదల ఇళ్లపై ప్రతాపం - పాలకుల కమీషన్ల దాహం** పేదలు ఎంతో కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి ఖమ్మం నగర సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నిర్మించుకున్న ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పేదల పొట్టకొట్టడం దారుణమని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు మండిపడ్డారు. ఇళ్లను కూల్చివేసిన అనంతరం కేవలం 311 మందిని మాత్రమే అర్హులుగా చూపిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, మరి మిగిలిన నిరుపేదల పరిస్థితి ఏమిటని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. **ఆరు గ్యారంటీలు సున్నా.. అవినీతి మిన్న** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 కల్లబొల్లి హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు. పదవి చేపట్టి ఇన్నాళ్లవుతున్నా ఏ ఒక్క హామీని కూడా చిత్తశుద్ధితో అమలు చేసిన దాఖలాలు లేవని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ఆదాయ వనరుల విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని వారు ఎండగట్టారు. 2.3 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం 1.4 లక్షల కోట్లకు పరిమితం కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీయడానికి సంకేతమని విశ్లేషించారు. అప్పుల కోసం పాకులాడుతున్న ప్రభుత్వం, కాంట్రాక్టుల్లో 40 శాతం కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. **ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనానికి నాంది** నిరుపేదల ఉసురు తగిలిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభమవుతుందని బీజేపీ నాయకులు జోస్యం చెప్పారు. పేదలకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వం తన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఇక్కడితో ఆగిపోదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బీజేపీ చేపడుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ఇది అద్దం పడుతోందని వివరించారు. ఈ ప్రజా ఉద్యమానికి ఈటల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి రాష్ట్ర అగ్రనాయకత్వం పూర్తి మద్దతు ఉందని, రేవంత్ రెడ్డి మెడలు వంచైనా ప్రజల హక్కులను కాపాడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్, నాయకులు నున్నా రవికుమార్, రవిరాథోడ్,గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు,, రామ్మెట్టి నాగేశ్వరరావు, కుంచెం కృష్ణారావు, వక్కలంక సుబ్రమణ్యం, మేకల నాగేందర్, మంద సరస్వతి,రజిని రెడ్డి, ఏలూరి నాగేశ్వరరావు, మణి, ఇవి రమేష్, జ్వాల నరసింహారావు, గడిల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర ఉగాది పరాభవ నామ సంవత్సర వేళ బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్



**రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ వి చందు నాయక్, వెంకన్నగూడ గ్రామ సర్పంచ్ అశోక్, రంగాపూర్ గ్రామ సర్పంచ్ గోవు అంజమ్మ**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 20:** నూతన తెలుగు సంవత్సర ఉగాది పరాభవ నామ సంవత్సర వేడుకల వేళ షాద్ నగర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. నియోజకవర్గ పరిధిలోని ఉప్పర గడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ వి చందు నాయక్, ఉప సర్పంచ్ శ్రీలత తిరుపతయ్య, వార్డు సభ్యులు తులసీరామ్, కమల, కోటేశ్వరి, జ్యోతి రాజేష్ తదితరు గ్రామ పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ అభివృద్ధి కొరకై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా వెంకన్నగూడ గ్రామ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య వార్డు సభ్యులు సునీత రాజు స్వప్న విజయ్ సుశీల రవి వేణప్ప మాల నరసింహులు వడ్డె శ్రీను వేణుగోపాల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు వడ్డే నారాయణ, ఉండాల రాజయ్య, శివ గణేష్ రాజు ఆనంద్ కిష్టయ్య శివయ్య, సురేష్ వరుణ్ మల్లేష్ కార్తీక్ ప్రవీణ్ నర్సింలు తేజ వెంకటేష్ జంగయ్య తదితరులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రంగాపూర్ గ్రామ సర్పంచ్ గోవు అంజమ్మ ఉపసర్పంచ్ జింకల బసవయ్య వార్డు సభ్యులు జింగల రామచంద్రి శ్రీనివాస్ చందు కావలి అంజయ్య శ్రీరాములు గోవు రవికుమార్ గోవు సుధాకర్ తదితరులు కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. **రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మకంతో పార్టీలోకి చేరిన వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాను రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో విజయ బావుటా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని, కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ప్రభుత్వ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, నాయకులకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకం, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీ పట్ల నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారి అందరిని ఆహ్వానిస్తూ పార్టీలకతీతంగా కష్టపడి పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు.

# ఘనంగా మేరమ్మ యాడి జాతర

**- సేవాలాల్ యూత్ అసోసియేషన్ గుండెపుడి**



**తొలి అక్షరం/మరిపెడ మార్చ్ 19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామ తండాలో బంజారాల కులదైవం అయినటువంటి మేరమ్మ యాడి జాతరను తండా ప్రజలు భక్తిశ్రద్ధలతో కొలిచి కోరిన కోరికల్ని తీర్చే తల్లిగా మా కష్టాలన్నీ దూరం చేయాలంటూ ప్రజలందరూ సాగిలపడ్డారు పెద్దలు యువకులు అందరూ కలిసి ఘనంగా పూజా కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి కమిటీ సభ్యులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు బర్మావత్ బాలాజీ వర్మావత్ సోమన్న పెద్దపులి శీను పెద్దపులి స్వామి పెద్దపులి వాసు నాగరాజు పెద్దపులి కుమార్ రాజు రమేష్ చంటి నరేష్ బాదావత్ నరేష్ పి రవి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వపు చిరునామా.. మమతల మహాసాగరం ' సమ్మి గౌడ్ ఫౌండేషన్' అధినేత సమ్మయ్య గౌడ్

**కులమతాలకు అతీతంగా సేవల**

**సుగంధం పంచుతున్న సేవామూర్తి**

**కేసముద్రం ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

**ఆడబిడ్డలకు సారె పెట్టే అన్నగా ఆదర్శం**

**పేదల పెళ్లిళ్లలో అండగా నిలిచే దాతృత్వ హృదయం**

**హిందూ, ముస్లిం పండుగల్లో సమానంగా సేవా కార్యక్రమాలు**

**ఆకలి తీర్చే అన్నదాతగా పేరు గాంచిన సేవామూర్తి**

**అంత్యక్రియల్లోనూ అండగా నిలిచే అరుదైన వ్యక్తిత్వం**

**యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న సమ్మయ్య గౌడ్**

**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సేవా యజ్ఞం**

**"సమస్య ఉంటే సమ్మయ్య గౌడ్ ఉన్నారు"**

**అనే నమ్మకం ప్రజల్లో బలంగా స్థిరపడింది**









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 20:** కేసముద్రం సమాజంలో సంపద సంపాదించడం తెలిసిన వారు ఎంతో మంది ఉన్నా, ఆ సంపదను సమాజానికి అంకితం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే వారు చాలా అరుదు. అలాంటి అరుదైన వ్యక్తిత్వాల్లో ఒకరు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్. కేసముద్రం పరిసర ప్రాంతాల్లో ఆయన పేరు వినగానే ప్రజల కళ్లలో నమ్మకం, గుండెల్లో ధైర్యం కలుగుతుంది. "ఎవరూ లేని వారికి నేనున్నాను" అనే భావంతో ముందుకు సాగుతున్న ఆయన, ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తున్నాయి. పండుగలు వస్తే పేద కుటుంబాల్లో ఆనందం పంచడంలో సమ్మయ్య గౌడ్ ఎప్పుడూ ముందుంటారు. ముఖ్యంగా బతుకమ్మ పండుగ సందర్భంగా వేలాది మంది ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తూ, సొంత అన్నలా 'సారె' పెట్టి గౌరవించడం ఆయన ప్రత్యేకత. పేద కుటుంబాల్లో జరిగే పెళ్లిళ్లలో పుస్తె-మెట్టెలు, బట్టలు, అవసరమైన సామగ్రి అందజేస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఆడబిడ్డల జీవితాల్లో ఆనందం నింపాలనే ఆయన తపన ప్రతి కార్యక్రమంలో ప్రతిబింబిస్తుంది. మత భేదాలకు అతీతంగా మానవత్వమే ముఖ్యమనే సందేశాన్ని ఆచరణలో చూపుతున్న సమ్మయ్య గౌడ్, హిందూ పండుగలతో పాటు ముస్లిం సోదరుల పండుగలకూ సమానంగా సహాయం అందిస్తున్నారు. గణేష్ నవరాత్రులు, దసరా ఉత్సవాల సందర్భంగా యువతకు విగ్రహాలను అందజేయడం, దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణానికి విరాళాలు అందించడం మాత్రమే కాకుండా, రంజాన్, బక్రీద్ సందర్భాల్లో ముస్లిం సోదరులకు బట్టలు పంపిణీ చేస్తూ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారు. పేదరికం, ఆకలి, నిరాశలతో బాధపడుతున్న వారికి అండగా నిలవడంలో కూడా ఆయన ముందుంటారు. ఎక్కడ పేదవారు కనిపించినా వారికి ఆహారం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందిస్తూ వారిని సొంత బంధువుల్లా ఆదుకుంటారు. అందుకే స్థానికులు ఆయనను ప్రేమగా 'కేసముద్రం రాబిన్ హుడ్'గా అభివర్ణిస్తున్నారు. మనిషి బ్రతికున్నప్పుడు మాత్రమే కాదు, మరణానంతరం కూడా ఆ కుటుంబానికి అండగా నిలవడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం. పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే, అంత్యక్రియలకు అవసరమైన బియ్యం, ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలుస్తున్నారు. ఆ కష్టకాలంలో వారికి ధైర్యం చెప్పి, తోడుగా నిలవడం ఆయన మానవత్వానికి ప్రతీక. యువత అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సమ్మయ్య గౌడ్, క్రీడలను ప్రోత్సహించడం, టోర్నమెంట్లు నిర్వహించడం, పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, విద్యా అవసరాలు తీర్చడం వంటి కార్యక్రమాల ద్వారా ఒక తరం భవిష్యత్తును నిర్మిస్తున్నారు. యువత సరైన దారిలో నడవాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఈరోజు కేసముద్రం పరిసర ప్రాంతాల్లో "సమస్య ఉందా? సమ్మయ్య గౌడ్ గారికి చెప్పండి" అనే నమ్మకం ప్రజల్లో బలంగా నెలకొంది. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ వెంటనే స్పందించి సహాయం అందించడం ఆయన ప్రత్యేకత. తన సంపాదనలో పెద్ద భాగాన్ని సమాజ సేవకే కేటాయిస్తూ వేలాది కుటుంబాలకు ఆదరణగా నిలుస్తున్నారు. మనిషి రూపంలో ఉన్న దేవుడు అంటే ఎవరని అడిగితే, కేసముద్రం ప్రజలు చూపించే పేరు సమ్మయ్య గౌడ్. సమ్మి గౌడ్ ఫౌండేషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు, అది అనేక కుటుంబాలకు ఆశ, భరోసా, ఆదరణ. ఆయన ఇలాగే నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ మరెన్నో సేవలు చేయాలని ప్రజలు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

రిపోర్టర్ తాడూరి సంపత్



# చెన్నూరు మండల ఎద్దులకు మొదటి బహుమతి

**తొలి అక్షరం/చెన్నూరు మార్చి 20:-** బండలాగుడు పోటీలలో చెన్నూరు ఎద్దులు, మొదటి బహుమతిని సాధించాయి. నంద్యాల జిల్లా భానుముక్కలలో శ్రీ సుంకుల పరమేశ్వరిదేవి ఉగాది పండుగ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు జాతి ఎద్దులు నాలుగు పళ్ళ విభాగం బల ప్రదర్శన బండలాగుడు పోటీ వైభవంగా జరిగింది. 12 జతలు పోటీ పడగా 5377 అడుగులు లాగిన మన చెన్నూరు మండల వాసి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఎద్దులు భీమార్జునులు తిరుగులేని విజేతగా మొదటి స్థానం సాధించాయి. చెన్నూరు మండల పేరును రాయలసీమలో నలుదిక్కుల మొదటి స్థానంలో నిలబెడుతున్న సాయి కుమార్ రెడ్డిని, మండల ప్రజలందరూ సంతోషంతో అభినందించారు.

## పండుగల ద్వారా సమాజంలో ఐక్యత, శాంతి బలపడాలి:జనసేన శీలంశెట్టి లక్ష్మయ్య




**తొలి అక్షరం/పోరుమామిళ్ల, మార్చి 20: -** ఉగాది కొత్త ఆశలకు నాంది పలికే పండుగగా, రంజాన్ ఆత్మశుద్ధి, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని జనసేన లక్ష్మయ్య పేర్కొన్నారు. భిన్న మతాలు, భిన్న సంప్రదాయాలు ఉన్నప్పటికీ మనందరినీ కలిపే బలమైన బంధం ప్రేమ, పరస్పర గౌరవమేనని ఆయన అన్నారు. మనుషుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడమేపండుగల సారాంశం అన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత మరింతగా బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం నిండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంతో, సంతోషంతో ముందుకు సాగాలని అన్నారు. పేదల పట్ల దయ, ప్రేమ చూపించడం ద్వారా పండుగల నిజమైన భావాన్ని ఆచరణలో చూపించాలని సూచించారు. ఉగాది, రంజాన్ పర్వదినాలు అందరికీ శుభ ఫలితాలు తీసుకురావాలని, సమాజంలో సౌభ్రాతృత్వం మరింత వికసించాలని అన్నారు. పోరుమామిళ్ల మండల ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల పాలిట ప్రాణాధారం 'సమ్మీ గౌడ్' కష్టాల్లో ఉన్న కార్మికులకు అండగా నిలిచిన మహోన్నత సేవ

**వేతనాలు లేక ఆకలితో అలమటిస్తున్న శిశు సంరక్షణ విభాగ కార్మికులకు నెలరోజుల నిత్యావసరాల పంపిణీ**

**రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తక్షణ సాయం**


**"ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే నిజమైన నాయకుడు" డా. కుమార్ దుంగ్రోత్ ప్రశంసలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 20:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ, పేదల పాలిట ఆపద్బాంధవుడిగా పేరు తెచ్చుకున్న సమ్మీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ చిలువేరు సమ్మీ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. తాను ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే ఆయన, బాధిత కుటుంబాలకు "నేనున్నాను" అనే నమ్మకాన్ని నింపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర శిశు సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న దినసరి ఒప్పంద కార్మికులు గత ఆరు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దుస్థితిని గుర్తించిన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమ్మీ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో మానవత్వాన్ని ముందుకు తెచ్చి, ఐదుగురు బాధిత కార్మికులు సలేహా, మౌలబీ, రెహానా, వెంకటమ్మ, శివ కుటుంబాలకు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను వారి స్వగ్రామమైన బెథోలు గ్రామంలో నేరుగా అందజేశారు. ఈ సహాయం వారికి కష్టకాలంలో పెద్ద ఊరటనిచ్చింది. **"ఆయన సాయం జీవితాంతం మరువలేము" డా. కుమార్ దుంగ్రోత్** ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడు డా. కుమార్ దుంగ్రోత్ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం ఉన్న నాయకులు అరుదు. కానీ సమ్మీ గౌడ్ మాత్రం మా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, వారికి వెన్నుదన్నుగా నిలిచారు. ఆరు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆయన అందించిన సాయం అపూర్వం. ఆయన సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. **కన్నీటి కళ్లతో కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు** లబ్ధిదారురాలు సలేహా భావోద్వేగంతో మాట్లాడుతూ, "రోజువారీ కూలీలకు కూడా ఆదాయం వస్తున్నా, మేము ఆసుపత్రిలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నా ఆరు నెలలుగా ఒక్క రూపాయి కూడా రాలేదు. ఇంట్లో తినడానికి కూడా లేకపోయిన పరిస్థితిలో సమ్మీ గౌడ్ దేవుడిలా వచ్చి ఆదుకున్నారు. ఈ సహాయం మా జీవితాల్లో మర్చిపోలేనిది" అని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల కార్యనిర్వహణ అధ్యక్షుడు డా. కందుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, ఉపాధ్యక్షురాలు దార్ల జ్యోతి, సభ్యులు నీల, సరిత, యజ్ఞేశ్వర్, ఖాజా పాషా, సత్తార్, యాకుబ్ పాషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బెథోలు గ్రామానికి చెందిన సుమారు 50 మంది గ్రామస్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాంతి, సామరస్యాలకు రంజాన్ ప్రతీక: మియాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం

- ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు
- రహదారి నిబంధనలు పాటించి సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలి
- అత్యవసర వాహనాలకు మార్గం ఇవ్వడం అందరి బాధ్యత



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 20:** మియాపూర్, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు పరస్పర సహకారానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మరియు దానధర్మాల ద్వారా సమాజంలో శాంతి, సౌభాతృత్వాలు పెంపొందుతాయని ఆకాంక్షించారు. **ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సహకరించాలి:** పండుగ నేపథ్యంలో నగరంలోని ప్రధాన రహదారులు, మసీదుల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు సంయమనం పాటించాలని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా ప్రార్థనల సమయంలో వాహనాలను రోడ్లపై ఇష్టారాజ్యంగా నిలపకుండా, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే క్రమపద్ధతిలో ఉంచాలని కోరారు. దీనివల్ల సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు కలగవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను విధిగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సిగ్నల్ జంపింగ్ చేయకుండా ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలని తెలిపారు. అలాగే, అత్యవసర సేవల వాహనాలకు (అంబులెన్స్ వంటివి) ప్రాధాన్యతనిచ్చి మార్గం సుగమం చేయడం ప్రతి పౌరుడి కనీస బాధ్యతని గుర్తుచేశారు. ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సహకరించి, పండుగను ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా జరుపుకోవాలని సత్యానందం కోరారు.

# వీర హనుమాన్ జయంతి విజయ యాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయండి




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ప్రతి సంవత్సరం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ విజయాత్ర ఈ సంవత్సరం కూడా 2 ఏప్రిల్ 2026 గురువారం రోజున వీర హనుమాన్ జయంతి వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ బైక్ ర్యాలీ వరంగల్ రంగసాయిపేట మహంకాళి దేవస్థానం నుండి సాయంత్రం నాలుగు గంటలకు మొదలై వరంగల్ చౌరస్తా పోచం మైదాన్ ములుగు రోడ్డు అలంకార్ జంక్షన్ మీదుగా ర్యాలీ వస్తుంది చివరగా హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రం పక్కనగల హయగ్రీవ చారి గ్రౌండ్ లో హనుమంతునికి మహా హారతితో బైక్ ర్యాలీ ముగుస్తుంది. ఈ ముగింపు స్థలంలో సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 7:00 నుండి మొదలవుతాయి. కావున వరంగల్ మహానగరంలోని ట్రైసిటీస్ లో ఉన్న హిందూ బంధువులందరూ ఈ బైక్ ర్యాలీలో పాల్గొని ముగింపు సమావేశం వద్దకు కుటుంబ సభ్యుల తో వచ్చి ఆ హనుమంతుని ఆశీర్వాదాలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లావారు సమస్త హిందూ బంధువులందరినీ సాదరంగా ఆహ్వానిస్తూ భక్తులందరూ ఈ ముగింపు హారతికి సమావేశానికి హాజరు కావాలని కోరుకుంటుంది. ఈ ప్రెస్ మీట్ లో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు నేలకొండ భాస్కర్ రావు,విభాగ కార్యదర్శి నందాల చంద్రబాబు,వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి శివ రాములు,జిల్లా అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు బజరంగ్ దళ్ జిల్లా సంయోజకు సాయిరాం సిద్దు సాహసంయోజకులు హర్ష శ్రీధర్ జిల్లా సహకార్యదర్శులు సందీప్ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ రెడ్డి రవి వరంగల్ జిల్లాలోని అన్ని ప్రఖండ అధ్యక్షులు కార్యదర్శులు బజరంగ్దళ్ సంయోజకులు పాల్గొన్నారు. వివరాలు కొరకు విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు 9346975948 సంప్రదించవచ్చని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎంజీఎం సూపరిండెంటెంట్ డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఎంజీఎం హాస్పిటల్ లో వరంగల్ టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ ఎంజీఎం ఆఫీస్ సూపరిండెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా,అలాగే ఆఫీస్ సూపరిండంట్ గా రవికుమార్ కూడా పదోన్నతి పొందిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్రారెడ్డి పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెండెంట్ మాట్లాడుతూ...ఉత్తర తెలంగాణలో గుండెకాయ లాంటి ఎంజీఎం ఆసుపత్రి కి వచ్చే పేద రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంజీఎం ఉద్యోగులందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఎంజీఎం లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాయకుడు టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అని వారన్నారు, రామ్ కిషన్ మాట్లాడుతూ...ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తెరిగి పని చేయాలని,పేదల సంజీవని అయిన ఎంజిఎం ఆసుపత్రికి వచ్చే పేదలకు నిస్వార్థంగా సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తేవాలని తనపదోన్నతి కి శుభాకాంక్షలు తెలిపినప్రతివక్కరికి ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ యం ఓ, ఏ డి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం,ఉపాధ్యక్షులు వంశీధర్ బాబు,దుర్గారావు,జిల్లా బాధ్యులు భరత్,సత్యనారాయణ,వంగ రవీందర్,నాగేశ్వరరావు,మొహమ్మద్ యూసఫ్, కిషన్, గోపి, కృష్ణ సిటీ యూనిట్ కోశాధికారి శ్రీనివాస్,సిటీ యూనియన్ బాధ్యులు నాగిరెడ్డి యాదగిరి,మురళి,అర్చన,స్వరూప,శైలజ కిషన్,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి భాను ప్రకాష్, ఎంజీఎం సిబ్బంది శ్రీనివాస్,రఘు, మల్లేశం,రాధాకృష్ణ,శ్రీధర్,రాజు,మధు,సాంబ శివుడు తదితరులు పాల్గొన్నారు

# తల్లి పేరనున్న భూమిని సమానంగా పంచాలి

- అన్నదమ్ముల సమస్యలోకి పొంగులేటిని, దయాకర్‌రెడ్డిని లాగొద్దు
- తండ్రి పేరనున్న భూమిని కాజేసేందుకు యత్నం
- మీడియా సమావేశంలో కొప్పుల రమేష్ అన్నదమ్ములు

**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 20:** తల్లి పేరనున్న భూమిని ఆమె ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వారసులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కొప్పుల రమేష్, కొప్పుల నాగేశ్వరరావు, కొప్పుల జనార్దన్, కొప్పుల జైపాల్, కొప్పుల నాగేశ్వరరావు తండ్రి జైపాల్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంకు చెందిన వారు మీడియాతో మాట్లాడుతూ.. తీర్థాల రెవెన్యూలోని 760 సర్వే నెంబర్‌లో కొప్పుల పేరమ్మ పేరు మీద ఉన్న 4.13 కుంటలు వెట్ట భూమిని కొప్పుల రామారావు తన భార్య సుధారాణి పేరు మీద, ఎకరం ఒక కుంట మాగాణిని అతని కొడుకు ప్రఫుల్లకుమార్ పేరు మీద దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. ఇది తెలుసుకున్న రామారావు తల్లి వీరమ్మ దానిని రద్దు చేయించి, తన ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వీలునామా రాసిందని, అఫిడవిట్‌లో పేర్కొందనితెలిపారు. కొప్పుల పుల్లయ్య పేరు మీద ఉన్న 5 ఎకరాల 32 కుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రామారావు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇది అన్నదమ్ముల, పాలెభాగాల సమస్య అని అన్నారు. ఇందులోకి అనవసరంగా మంత్రి పొంగులేటిని, ఆయనక్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి దయాకర్‌రెడ్డిని లాగుతున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. తమ సమస్యకు, పొంగులేటికి, దయాకర్‌రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి అంటే గిట్టని వారు కొప్పుల రామారావు, జగదీష్ తోటి రాజకీయంగా పూయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. తమ సమస్యను తామే పరిష్కరించకుంటామన్నారు. దీనికి రాజకీయం పూయవద్దని వారు సూచించారు.




# ఇతర రాష్ట్రాల కార్మికులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

**కార్మికుల రక్షణకే ప్రాధాన్యంఢ నందిగామలో పోలీసుల అవగాహన కార్యక్రమం**

**అప్రమత్తంగా ఉండండి... సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై పోలీసుల హెచ్చరిక**

**కార్మికుల కోసం ప్రత్యేక సమావేశం ... భద్రత, చట్టాలపై అవగాహన**

**నందిగామ ఎస్‌హెచ్‌ఓ పి.ప్రసాద్ వెల్లడి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి20:** రంగారెడ్డి జిల్లా నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్టీ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్‌హెచ్‌ఓ పి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమై, రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలియని వ్యక్తులకు ఫోన్ నంబర్లు, ఓటీపీలు చెప్పకూడదని, లాటరీలు, తక్కువ ధరల ఆఫర్ల పేరుతో మోసపోకూడదని హెచ్చరించారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం ప్రాణాలకు ప్రమాదకరమని, జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలిపారు. అదేవిధంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. మత్తులో నేరాలకు పాల్పడితే కఠినమైన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. పోక్సో చట్టం గురించి వివరించిన పోలీసులు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పిల్లల రక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఏదైనా సమస్య ఎదురైనా, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలని, స్థానిక పోలీసులను సంప్రదించాలని కార్మికులకు సూచించారు.

# 2027 ప్రపంచకప్‌నకు బీసీసీఐ భారీ ప్రణాళికలు

### జట్టు ఎంపిక, ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఐపీఎల్ ప్రదర్శనపై నిఘా

### 20 మందితో జాబితా సిద్ధంచేసిన బీసీసీఐ అధికారులు



2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా ఏడాదిపైగానే సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ముందుగానే జట్టు రూపకల్పనపై దృష్టి పెట్టింది. గత ఐసీసీ టోర్నీల్లో విజయాలు సాధించిన భారత జట్టు, ఈసారి కూడా ట్రోఫీపై కన్నేసింది.ఇటీవల భారత వన్డే, టెస్ట్ జట్లకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి ఎదురవడం బీసీసీఐ ఆలోచనలను ప్రభావితం చేసింది.బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఐపీఎల్ 2026 మ్యాచ్‌లను జాగ్రత్తగా పరిశీలించనుంది. ప్రతి సెలెక్టర్ వారానికి కనీసం ఒక మ్యాచ్‌ను ప్రత్యక్షంగా లేదా టీవీ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు.అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఈ కమిటీ వరల్డ్ కప్‌నకు సరైన జట్టును ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించనుంది.వరల్డ్ కప్ కోసం బీసీసీఐ సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇందులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ప్రధానంగా ఉంటారు.కొత్త ఆటగాళ్లను ఎక్కువగా ప్రయోగించకుండా, స్థిరమైన జట్టుతో ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంది.టెస్ట్ క్రికెట్‌లో ప్రయోగాలకు బీసీసీఐ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లు ప్రధాన ఎంపికగా కొనసాగనున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో కూడా వీరే కీలకంగా ఉండనున్నారు.టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. ఇటీవలి సిరీస్‌ల్లో వీరి ప్రదర్శన స్థిరంగా ఉండటం గమనార్హం. అయితే ప్రతి మ్యాచ్ వీరి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. వరల్డ్ కప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.భారత జట్టు ఈ ఏడాది జూన్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్ కూడా వరల్డ్ కప్ జట్టు ఎంపికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. బీసీసీఐ ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం భారత జట్టు సీరియస్‌నెస్‌ను చూపిస్తోంది. అనుభవం, యువత కలయికతో 2027 వరల్డ్ కప్‌కు బలమైన జట్టు సిద్ధం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారు: కైఫ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సపోర్ట్ స్టాఫ్‌పై ఆ జట్టు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆర్‌సీబీలో కొత్త శకం మొదలైందని, అక్కడ ఆటగాళ్లను కాకుండా మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారని తెలిపాడు. జట్టులోని ప్రతి ఆటగాడితో ఫలితాన్ని రాబడుతున్నారని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా మార్చి 28(శనివారం) ఈ మ్యాచ్ జరగనుంది. అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ ఆర్‌సీబీ జట్టును విశ్లేషించాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో అర్థం కావడం లేదని, అతని కోసం దేవదత్ పడిక్కల్‌ను పక్కనపెడుతారా అనేది చూడాలన్నాడు. 'బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పిచ్.. బంతి బ్యాట్ మీదకు వచ్చేలా ఆడేవారికి, షాట్ మేకింగ్‌ను ఇష్టపడేవారికి, ఫాస్ట్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే బ్యాటర్లకు బాగా సహకరిస్తుంది. వెంకటేష్ అయ్యర్ వేగంగా వచ్చే బంతులను ఆడేందుకు ఇష్టపడతాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ తుది జట్టులో తీవ్రమైన పోటీ ఉంది. వెంకటేష్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో నాకు తెలియదు. గత సీజన్‌లో దేవదత్ పడిక్కల్ చాలా బాగా రాణించాడు. పడిక్కల్, రజత్ పాటిదార్, విరాట్ కోహ్లీతో పాటు కోచ్‌ల గురించి మాట్లాడితే.. వారు జట్టులో ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించారు. టీమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ వంటి ఆటగాళ్లకు నిర్దిష్టమైన పాత్రలను అప్పగించారు. వారు కూడా మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఆర్‌సీబీ కోచ్‌లు ఇప్పుడు కొత్త ఆటగాళ్లను తయారు చేస్తున్నారు. అదే ఆ జట్టులో కనిపిస్తున్న ప్రధాన మార్పు. ప్రధాన బౌలర్ హాజెల్ వుడ్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆరంభంలో ఆర్‌సీబీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. కానీ ప్రస్తుత కోచింగ్ స్టాఫ్ ఎవరిని జట్టులోకి తీసుకువచ్చినా వారి నుంచి ఆశించిన ఫలితాన్ని రాబడుతున్నారు. గత సీజన్‌లో ఆరు, ఏడు సార్లు ప్రత్యర్థి జట్లను 150 పరుగుల లోపే కట్టడి చేశారు. ఇలా గతంలో ఎన్నడూ జరగలేదు. సుయాష్ వంటి ఆటగాడికి పెద్దగా అనుభవం లేకపోయినా.. అతని నుంచి మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు రాబట్టారు. కృనాల్ పాండ్యా తన బౌలింగ్‌తో మ్యాచ్‌లు గెలిపించాడు. రీప్లేస్‌మెంట్‌గా ఎవరు వచ్చినా వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబడుతున్నారు. ఆటగాళ్లు తమ సామర్థ్యానికి మించి రాణించేలా ఆర్‌సీబీ కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారు.ఆర్‌సీబీ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడించాలనుకుంటే ఒక పేసర్‌ను వదులుకోవాల్సి వస్తుంది.



## వన్డే వరల్డ్ కప్ రేసు నుంచి

# వెస్టిండీస్ ఔట్ !

ఇటీవల టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే వన్డే క్రికెట్ సందడి మొదలైంది. బంగ్లాదేశ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా పులులు అద్భుత ప్రదర్శన చేశాయి. నిర్ణయాత్మకమైన చివరి వన్డేలో 11 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకున్నాయి. ఈ గెలుపు బంగ్లాదేశ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, 2027 వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ రేసులో ఆ జట్టును ముందు వరుసలో నిలబెట్టింది.బంగ్లాదేశ్ సాధించిన ఈ విజయంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, బంగ్లాదేశ్ 10వ స్థానం నుంచి 9వ స్థానానికి ఎగబాకగా, వెస్టిండీస్ జట్టు 9 నుంచి 10వ స్థానానికి పడిపోయింది. 2027 వన్డే ప్రపంచకనప్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం ఇస్తున్నాయి. ఆతిథ్య దేశాలుగా ఈ రెండు జట్లు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన ఎనిమిది జట్లు ర్యాంకింగ్స్ ఆధారంగానే ప్రవేశిస్తాయి.వెస్టిండీస్ జట్టు 2027 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే టాప్–10లో కొనసాగడం తప్పనిసరి. కానీ, ప్రస్తుతం బంగ్లాదేశ్ జోరు చూస్తుంటే కరేబియన్ జట్టుకు కష్టాలు తప్పేలా లేవు. రాబోయే వన్డే మ్యాచుల్లో వెస్టిండీస్ ఓడిపోతే, ఆ జట్టు క్వాలిఫికేషన్ రేసు నుంచి పూర్తిగా తప్పుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే గత వన్డే వరల్డ్ కప్‌నకు అర్హత సాధించలేకపోయిన వెస్టిండీస్, మరోసారి అటువంటి చేదు అనుభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం ఆ జట్టు అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది.మరోవైపు, గత వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయిన భారత్, ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ టైటిల్ చేజార్చుకోకూడదని పట్టుదలగా ఉంది. సౌత్ ఆఫ్రికా గడ్డపై జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలతో సిద్ధమవుతోంది. మొత్తానికి 2027 వన్డే వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ పోరు రసవత్తరంగా మారింది.

## దిల్లీ క్యాపిటల్స్‌కు బ్రేక్ ఇవ్వనున్న మిచెల్ స్టార్క్




క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 రసవత్తర పోరుకు సమయం దగ్గరపడింది. మార్చి 28 నుంచి పండగ మొదలుకావాల్సి ఉండగా, టోర్నీ ప్రారంభానికి ముందే పలు జట్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావించిన స్టార్ ప్లేయర్లు గాయాల బారిన పడి దూరం కావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్, దిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ వంటి జట్లు తమ ప్రధాన అస్త్రాలను కోల్పోయి ఇప్పుడు ప్రత్యామ్నాయాల వేటలో పడ్డాయి. సీజన్ ఆరంభానికి ముందే ఐపీఎల్ గ్లామర్‌ను తగ్గించేలా వరుసగా ఆటగాళ్లు తప్పుకుంటున్న ఈ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.  రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సీజన్ మొదలవ్వక ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ట్రేడ్ ద్వారా రాజస్థాన్‌లోకి వచ్చిన ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ సామ్ కరన్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే అవకాశం ఉంది. మార్చి 5న భారత్ తో జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ తర్వాత ఆయన ఎటువంటి మ్యాచ్ ఆడలేదు. కరన్ లేకపోవడం వల్ల ఆల్ రౌండర్ల విభాగంలో రాజస్థాన్ బలహీనపడనుంది. ప్రస్తుతం ఆ జట్టులో రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా వంటి ఆల్ రౌండర్లు ఉన్నప్పటికీ, కరన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం రాయల్స్ తీవ్రంగా అన్వేషిస్తోంది. ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సరికొత్త సారథి రాబోతున్నాడు.


## టెన్నిస్ చాలా కష్టంగా అనిపిస్తోంది.. ఓడిపోయానంటే నమ్మలేకపోతున్నా..!

మహిళల టెన్నిస్‌లో మరో సంచలనం. ఒకప్పుడు వరల్డ్ నంబర్ 1 ఇగా స్వియాటెక్ మియామి ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. శుక్రవారం జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో ఈ టాప్ సీడ్ అనూహ్యంగా ఓటమి పాలైంది. రెండు గంటల 10 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో పోలె మగ్ద లినెట్టే చేతిలో స్వియాటెక్ చిత్తైంది.ఫేవరెట్‌గా ఇంటర్ మియామి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఇగా స్వియాటెక్‌కు భారీ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయం చవిచూసిందీ మూడో ర్యాంకర్. 50వ ర్యాంకర్ పోలె మగ్ద లినెట్టే తొలి సెట్ నుంచి జోరు చూపించి 6–1, 5–7, 6–3తో స్వియాటెక్‌కు చెక్ పెట్టింది. దాంతో, డబ్ల్యూటీఏ టూర్‌లో తొలి రౌండ్‌లో 73 విజయాల రికార్డుకు బ్రేకు వేసింది.



## భారత్‌లో 2028 ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్

2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. పోలాండ్‌లోని టోరూన్ నగరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2028 సంవత్సరానికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించామని వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లే సుమరివాలా ప్రకటించారు. ఈ ఏడాదికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోలాండ్ నగరంలో మార్చి 20–22 వరకు జరగనుంది. ఈ ఈవెంట్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతకు భారత్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఈ మెగా ఈవెంట్ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగనుంది. కాగా, 2028 ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కోసం తమ బిడ్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) వేసింది. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం ఈ ఏడాది జనవరిలో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో ఉన్న అత్యాధునిక ఇండోర్ సదుపాయాన్ని పరిశీలించింది. ఈ క్రమంలో తాజా నిర్ణయం వెలువడింది.కాగా, 2028లో జరగబోయే ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంపై ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సగూ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుతోందనడానికి ఈ పరిణామం ఒక సూచిక అని పేర్కొన్నారు. "ప్రపంచ అథ్లెటిక్స్ 2028 ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించే బాధ్యతను భారత్‌కు అప్పగించింది. ఇది భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుదలకు నిదర్శనం. ప్రముఖ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా ఒలింపిక్, ప్రపంచ పతకాలు గెలిచినప్పటి నుంచి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది." అని బహదూర్ సింగ్ సగూ వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ప్రతిష్టాత్మక




ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి న్యూజిలాండ్ కూడా గతంలో ఆసక్తిని వ్యక్తం చేసింది. అయినప్పటికీ 2028లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించే అవకాశం భారత్‌కు దక్కింది. భారత్ పోటీలో ఉన్నందున ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే నిర్ణయం తీసుకున్నప్పుడు తమను లోపలికి అనుమతించలేదన్నారు సాంకేతిక కమిటీ ఛైర్మన్, ఏఎఫ్ఐ మాజీ కార్యదర్శి రవీందర్ చౌదరి. ఆ తర్వాత ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని భారత్‌కు ఇచ్చినట్లు వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్స్ ప్రకటించిందని తెలిపారు. ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్‌లో సాధారణంగా మూడు రోజుల పాటు 26 ఈవెంట్‌లు (పురుషులకు, మహిళలకు చెరో 13) జరుగుతాయి. పోలాండ్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌లో 4ఇ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేను మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఆ 13 ఈవెంట్లలో 60 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500మీటర్లు, 3000 మీటర్లు, 60 మీటర్లు హర్డిల్స్, 4ఇ400 మీటర్లు రిలే, హై జంప్, పోల్ వాల్ట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, హెప్టాథ్లాన్ (మహిళలకు పెంటాథ్లాన్) ఉన్నాయి. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో 2024లో ప్రారంభమైంది. అక్కడి అత్యాధునిక ఇండోర్ ఫెసిలిటీలో 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ కూడా బిడ్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఏషియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు సభ్యుల ప్రతినిధి బృందం ఈ ఏడాది కళింగ స్టేడియం కాంప్లెక్స్‌ను పరిశీలించింది.

# అట్టహాసంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు












## ఉగాది రోజు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం

## తారల రాకతో పులకించిన చిత్రసీమ

ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ సినీ అవార్డులు వేడుక అంగరంగ వైభవంగా సాగింది. చిత్రసీమ మొత్తం తరలిరావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ఏర్పాటు చేసి రెండేళ్లుగా ఘనంగా ప్రదానం చేస్తోంది. ఉగాది అనగానే గతంలో తెలుగు ప్రేక్షకులు.. చిత్రసీమ సినీ పురస్కారాల పండగని గుర్తు చేసుకొనేది. పలు కారణాలతో మధ్యలో పద్నాలుగేళ్లపాటు ఈ పురస్కారాలకు నోచుకోలేకపోయింది తెలుగు సినిమా. గతేడాది నుంచి సినిమా రంగంలోని ప్రతిభకు పట్టం కడుతూ... ఉత్తమ చిత్రాల రూపకల్పన కోసం ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ప్రదానం చేస్తోంది. గత ఆనవాయితీ మేరకే ఈసారి ఉగాది సందర్భంగానే గద్దర్ సినీ పురస్కారోత్సవం - 2025 వేడుకని నిర్వహించడం విశేషం. తెలుగు సంవత్సరాది రోజున... పురస్కారాల్ని చేతపట్టి సినీ తారలు, సాంకేతిక బృందాలు, దర్శక నిర్మాతలు మురిసిపోయారు. దక్షిణాది తారలతోపాటు... హిందీ తారలూ ఈ వేడుకలో పాల్గొని ప్రధాన ఆకర్షణగా నిలిచారు.సాంస్కృతిక కార్యక్రమాలు, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుక ఆద్యంతం సందడిగా సాగింది. అలనాటి తారలు సావిత్రి, శ్రీదేవి, సౌందర్య తదితరుల్ని గుర్తు చేస్తూ... కథానాయిక నిధి అగర్వాల్ వేదికపై చేసిన నృత్యాలు, గాయని మంగ్లీ ఆటాపాట, 'నాగబంధం'లోని నమోరే పాటకు నభా నటేశ్, దక్ష నాగర్కర్ నృత్యాలు, దేవిశ్రీప్రసాద్ హుషారెత్తించేలా పాడిన పాటలు, ఆయన మార్క్ సంగీత ప్రదర్శనలు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగుసినీ తారలు, పురస్కార గ్రహీతలతోపాటు హిందీ నుంచి వచ్చిన మాధురీ దీక్షిత్, జెనీలియా, రితేశ్ దేశ్ముఖ్ సందడితో వేడుక కళకళలాడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్.డి.సి ఎండీ సీహెచ్ ప్రియాంక తదితరులు విజేతలకు పురస్కారాల్ని ప్రదానం చేశారు. సాయిప్రసాద్ (తండ్రి రమేశ్ ప్రసాద్ బదులుగా, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు), సుద్దాల అశోక్ తేజ (సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు), అశ్వినీ దత్ (నాగిరెడ్డి చక్రపాణి అవార్డు), కమల్‌హాసన్ (సింగీతం శ్రీనివాసరావుకు బదులుగా, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు) దక్కించుకున్నారు. సిఎంరేవంత్‌రెడ్డి, రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరిస్తున్న నాగచైతన్య, రష్మిక ఉత్తమ నటి పురస్కారం అందుకోవడానికి వేదికపైకి వచ్చిన రష్మిక మందన్నని 'మా ఊరి కోడలు...' అంటూ యాంకర్ సుమకి పరిచయం చేశారు రేవంత్‌రెడ్డి. పురస్కారం అందుకున్న అనంతరం రష్మిక మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న ఈ పురస్కారం ఎంతో ప్రత్యేకం. రాష్ట్ర ప్రభుత్వం నా నటనని మెచ్చి పురస్కారం ఇచ్చిందని అన్నారు. ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న నాగచైతన్య మాట్లాడుతూ 'పదహారేళ్ల సినీ ప్రయాణంలో ఇదెంతో ప్రత్యేకమైన గుర్తింపు. గద్దర్ గొప్ప వ్యక్తి, విప్లవకారుడు. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీనియర్ కథానాయిక మాధురీ దీక్షిత్ నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'కళాకారులకు ఎక్కడ గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం, ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నానుడి. దాని అర్థం పరమార్థం గ్రహించి నిర్లక్ష్యానికి గురైన పురస్కారాల్ని మళ్లీ పునరుద్ధరించి, పునరుజ్జీవం పోసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మేం కలిసిన ప్రతిసారీ సినిమా గురించి, సినిమా అభివృద్ధి గురించే చర్చ ఉంటుంది. తెలుగు సినిమా, దక్షిణ భారత సినిమా అని కాదు, భారతదేశ సినిమాకు హైదరాబాద్‌ని కేంద్రంగా నిలిపేందుకు, ఆ దిశగా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ జరిగినప్పుడు సినిమాకి ప్రాధాన్యం కల్పించారు. చిత్ర పరిశ్రమకు చెందిన మంచి చెడులు చర్చించి సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చారు. సినిమావాళ్లకు అతి దగ్గరగా ఉన్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గద్దర్ సినీ పురస్కారాల్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆ దిశగా ప్రోత్సహిస్తే యువతరం మరిన్ని సినిమాలు చేస్తుంది' అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కథానాయకుడు నాగార్జున చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం అందుకున్న జయసుధ మాట్లాడుతూ 'ఏఎన్నార్‌తో ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించాను. ఆయన హృదయానికి చికిత్స జరిగిన అనంతరం తిరిగి సినిమాల్లోకి వచ్చినప్పుడు 'ట్రెండ్ మారిపోయింది కదా, నటనలో ఏమైనా మార్పులు చేసుకోవాలా?' అంటూ అప్పుడప్పుడే పరిశ్రమలోకి వచ్చిన నటుడిలా అడిగేవారు. అంత గొప్ప నటుడు అంత సాధారణంగా ఉండటం మా అందరికీ ఓ గొప్ప పాఠం' అన్నారు. కాంతారావు పురస్కారాన్ని అందుకున్న ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ 'పదమూడేళ్లపాటు సినీ పరిశ్రమ పురస్కారాల కోసం ఎదురు చూసింది. అలాంటిది సూపర్‌స్టార్ కృష్ణ అభిమాని అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతేడాది పురస్కారాల్ని పునః ప్రవేశపెట్టి తెలుగు సినిమా ఉనికిని, కళాకారుల్ని గుర్తించి, గౌరవించినందుకు నా అభినందనలు. గద్దర్ ప్రజా వాగ్గేయకారుడు. ఆయన పేరుపై ఈ పురస్కారాల్ని అందించినందుకు నా సెల్యూట్. ఎన్టీఆర్, ఏఎన్నార్ తర్వాత అంతటి మరో హీరో కాంతారావు. తెలంగాణ గడ్డ బిడ్డ అయిన ఆయన పేరుపై పురస్కారాన్ని నాకు ఇచ్చి జన్మ ధన్యం చేశారు' అన్నారు. బి.ఎన్.రెడ్డి పురస్కారానికి ఎంపికైన సీనియర్ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తరఫున కమల్‌హాసన్ పురస్కారాన్ని స్వీకరించడం విశేషం. పైడి జయరాజ్ పురస్కారాన్ని అందుకున్న కమల్‌హాసన్ మాట్లాడుతూ 'సింగీతం పురస్కారం అందుకున్నప్పుడు నాకు ఆయన 'సొమ్మొకడిది సోకొకడిది' సినిమా గుర్తుకొచ్చింది. గద్దర్‌కు ఉన్న మిలియన్లకొద్దీ అభిమానుల్లో నేను ఒకడిని. నా సినిమా కెరీర్‌లో నేను కలిసిన అత్యంత యువకుడైన సీనియర్ ఆయన. కవి, విప్లవకారుడైన ఆయన్ను గౌరవిస్తూ ఈ పురస్కారం ఏర్పాటు చేయడంతోనే మా అందరికీ గౌరవం దక్కినట్లైంది.' అన్నారు.

# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్

• దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం



ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.



# మణిరత్నం.. రహమాన్ కాంబో

• సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.



# దురంధర్ -2కు మంచి రెస్పాన్స్

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.

